విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 30, జూన్ -2025 4 పేజీలు

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, మంత్రి నారా లోకేష్ సారద్యంలో నిర్వహించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో వేమిరెడ్డి దంపతుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అంతా కలిసి పని చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారుప్రభుత్వం, పార్టీ కలిసి సమన్వయంతో పని చేయాలనీ, ఏడాది కూటమి పాలన విజయాలపై, జులై 2 నుంచి ఇంటింటికి ప్రచారం మొదలు పెడుతున్నామని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే క్రమంలోకూటమి భాగస్వాములంతా కలిసి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

కన్నెర్ర చేసిన కరేడు రైతులు

ఉలవపాడులో జాతీయ రహదారిపై ఆందోళన
సోలార్ ప్రాజెక్టులకు భూములు ఇవ్వబోం
ఇండో సోలార్ కంపెనీకి వ్యతిరేకం
ప్లకార్డుల ప్రదర్శన..రహదారి దిగ్బంధం

సోలార్ ప్రాజెక్టులకు భూములు ఇవ్వబోమని నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం పరేడ్ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. వందలాది మంది రైతులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. బీసీవై (భారత చైతన్య యువజన) పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ రైతులకు మద్దతుగా నిలిచారు. రైతులతో కలిసి ఆయన పరేడ్ గ్రామం నుంచి ర్యాలీగా జాతీయ రహదారికి వస్తుండగా రామకృష్ణపురం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాదాపు గంటసేపు ఆందోళనకారులను పోలీసులు నిలువ రించారు. రామ చంద్రయాదవ్ మరో మార్గంలో... జాతీయ రహదారికి చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు. అక్కడికి చేరుకున్న కుందుకూరు సబ్ కలక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూసేకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలివేస్తున్నట్లు తెలిపారు. భూ సేకరణ విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టినా రైతులకు అండగా ఉంటానని రామచంద్రయాదవ్ అన్నారు.

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీకి చెందిన సుమారు 8వేల ఎకరాలను ఇండో సోలార్ కంపెనీ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ విడుదలకు ముందే రైతులు అనేక విధాలుగా వ్యవసాయ భూముల్లో ఫ్యాక్టరీ నిర్మించి తమ పొట్ట కొట్టొద్దు అంటూ వినతి పత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు మాత్రం తమ పని చేసుకుని పోతూ కొద్దిరోజుల క్రితంనోటిఫికేషన్లు జారీ చేసి రెవిన్యూ కార్యాలయము మరియు పంచాయతీలలో రైతుల పేర్లను డిస్ప్లే చేశారు. అంతే కాకుండా బుధవారం నాడు ప్రత్యేక ప్రజా సమస్యల వేదిక పేరుతో సబ్ కలెక్టర్ అధ్యక్షతన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చి వ్యవసాయమే ముద్దు ఇండో సోలార్ కంపెనీ లాంటివి మాకొద్దు మేము రోజువారి కూలి చేసుకొని భూమిని నమ్ముకొని భూమి పై ఆధార పడి జీవించే రైతులము మా పొట్టలు కొట్టి మా భూములు లాక్కొని

కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పి మా జీవితాలతో చెలగాటమాడవద్దని సబ్ కలెక్టర్‌కు విన్నవించుకున్నప్పటికీ అధికారులు ఏమాత్రం లెక్క చేయకుండా రైతులకు నోటీసులు జారీ చేశారు. దీనితో ఆగ్రహించిన రైతులు ఒక్కసారిగా రోడ్ల మీదకు వచ్చి నిరసన చేపడతారని ముందుగానే బయటకు పొక్కడంతో పోలీసులు అధికారులు ముందుగానే రైతులను ఉద్యమ నాయకులను వామపక్షాలను అరెస్టు చేసి ఎలాగైనా రైతులనోర్లు నొక్కాలని ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ వస్తున్నాడనే సమాచారంతో పోలీసులు

2

దళితుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడం దారుణం : ఆర్‌పిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దళితుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకొని 9 కోట్ల 50 లక్షల ప్రభుత్వ ధనాన్ని నాశనం చేశారని బుజబుజ నెల్లూరు దగ్గర తుప్పు పట్టిన పాడైన వాహనాల దగ్గర ఆర్ పి ఐ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్కే మాబు మాట్లాడుతూ 2018 సంవత్సరం ఆఖరి నెలలో ఎన్ఎస్ఎఫ్డిసి కేంద్ర ప్రభుత్వం సమస్త వాళ్లు నిరుపేద దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాతారనే ఉద్దేశంతో సబ్సిడీ లోన్లు కింద వాహనాలు కేటాయించి లబ్ధిదారులకు

2

జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి వేదాయపాలెం టౌన్ పరిధిలోని వెంగళరావు నగర్ ప్రాంతంలోఏ బ్లాక్నందుతెల్లవారు జామున కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహణ నిర్వహించిన నెల్లూరు పోలీసులు. జిల్లాయస్. పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్పి(అడ్మిన్) సూచనల మేరకు, 4-సీఐ లు, 4-ఎస్ ఐ లు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 45 మందితో ఆపరేషన్. సుమారు 460 ఇళ్ళు తనిఖీసరైన పత్రాలు లేని 45 బైకులు, 1 ఆటో స్వాధీనం, 6 మంది స్థానికేతరులను గుర్తించి, వేలిముద్రలు

2

దుర్గమ్మ సేవలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు:ప్రఖ్యాత పుణ్యక్షేత్రం బెజవాడ ఇంద్రకీలాద్రి లో వెలసియున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని ఆదివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ నిర్వహకులు వేమిరెడ్డికి మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు అనంతరం విజయ భాస్కర్ రెడ్డి దుర్గమ్మకు నివేదనలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారులి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు అమ్మవారి కృపాకటాక్షాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు వేమిరెడ్డికి శాలువాతో సత్కరించి వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాద వినియోగాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

త్వరలో రెండుబ్రాంచీలు ఏర్పాటు చేస్తాం

12 శాతం డివిడెంట్ అందించిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 109వ మహాజన సభ టౌన్ హాల్లోచైర్మన్ అరిగెల నాగేంద్ర సాయి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా బ్యాంక్ చైర్మన్ అరిగెలనాగేంద్ర సాయి మాట్లాడుతూ నెల్లూరులో 109 సంవత్సరాల నుండి నిర్విరామంగా సామాన్య మధ్య తరగతి ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తూ లాభాలబాటలో ప్రయాణించడమేకాక నేడు12 శాతం డివిడెంట్ కూడా అందజేయడం జరుగుతోందని అన్నారు. అలాగే బ్యాంకు రెండు నూతన శాఖలను ఏర్పాటు చేయటానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఒకటి నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ ప్రాంతంలో మరొకటి నెల్లూరు జిల్లాలోని కావలి ఆత్మకూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు కూడా పరిశీలనలో ఉన్నదని రానున్న జనరల్ బాడీ సమావేశంలో ఈ శాఖలను ప్రారంభించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదే విధంగా అర్బన్ బ్యాంకులకు సంబంధించి ఇన్కమ్ 2లో

మాజీ సీఎం జగన్ పర్యటనను విజయంతం చేయాలి

తండ్రి పై కక్షతో అక్రమ కేసులు :కాకాని పూజిత

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : తోటపల్లి గూడూరు మండలంలోని వరకవిపూడి గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి స్వగృహంలో వైకాపా నేతలు విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకాని పూజిత మాట్లాడుతూ అక్రమ కేసులతో తండ్రిని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. నాన్న నిర్దోషిగా వస్తాడని కార్యకర్తలతో ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నేత ఏపీ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత, శంకరయ్య గౌడ్,జడ్పిటిసి శేషమ్మ,మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్,చిరంజీవి గౌడ్, దువ్వూరు గంగాధర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నెర్ర చేసిన కరేడు రైతులు

(మొదటి పేజీ తరువాయి)

ముందుగానే ఎక్కడకక్కడ చెకింగ్‌లు బారికెట్‌లు ఏర్పాటు చేసి ఎలాగైనా తనని ఈ ఉద్యమానికి రాకుండా ఆపి ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయ త్నించినప్పటికీ ముందస్తుగానే ఆయన రోడ్డు మార్గం గుండా రాకుండా సింగరాయకొండ చేరుకొని అక్కడినుంచి బింగినిపల్లి మీదగా నీటి మార్గం గుండా కరేడు చేరుకొని వేలాది మంది రైతులతో రహదారి దిగ్బంధం కార్యక్రమానికి వస్తున్న సమయంలో రామకృష్ణాపురం వద్ద భారీగా మోహరించిన పోలీసులు మూడంచల బారికేడ్లు ఏర్పాటు చేసి రోడ్డుకు అడ్డంగా పోలీసు వాహనాలు నిలిపి రైతులను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ కడుపు మండిన రైతులు తమ భూమి పోతుందేమో అని భయంతో తెగించి పోలీసులకు దండం పెట్టి అయ్యా మీరు కూడా రైతు కుటుంబాలకు పుట్టిన వారే మా లాంటి వాళ్ళ రెక్కల కష్టం చేస్తేనే పంట పండిస్తేనే ఆ పంటను మీరు తిన గలుగుతున్నారు. దయచేసి రైతులుకి అడ్డం తగలవద్దు అని విన్నపించుకున్న పోలీసులు తమ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించవలసిన నేపథ్యంలో రైతులు అడ్డంగా నిలబడ్డారు ఇక చేసేదేమీ లేక రైతులం దరూ ఏకమై పోలీసుల సైతం బారికేళ్ళను సైతం తొక్కుకుంటూచెట్లు పుట్టలు, పొలాల గుండా ఎవరికి తోచిన దారుల్లో ఎవరికి తెలిసిన దారుల్లో వారు ముందుకు సాగారు అయితే అక్కడికి వచ్చిన బోడే రామచంద్ర యాదవ్‌ను పోలీసులు అడ్డుకోవడంతో అతని కోసం కొంత సమయం వెచ్చించినప్పటికీ అందరూ కలిసి వేలాదిగా తరలివచ్చి రహ దారిపై బైఠాయించడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం కలిగింది ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కలగజేసుకొని ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేసి రైతులకు న్యాయం జరిగేలా చూసుకుంటామని తెలియ చెప్పడంతో రైతులఅక్కడి నుంచి తిరిగి వెళ్లారు అయినా కరేడు భూముల జోలికొస్తే సహించేది లేదని తెగేసి చెప్పారు.

దళితుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడం దారుణం : ఆర్‌పిఐ

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేయమంటే ఎన్నికల కోడ్ వచ్చినందున నిలిపివేశారు ఎన్నికలు పూర్తి అయిన తర్వాత కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఆ వాహనాలు దేనికి పనికి రాకుండా చేసి దళితుల ఆర్థిక అభివృద్ధి అడ్డుకున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు 9 కోట్ల 50 లక్షల వాహనాలు అలా దేనికి పనికి రాకుండా చేసిన సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించాలని ఆర్‌పిఐ డిమాండ్ చేస్తుందన్నారు ఎక్కడ చూసినా దళితులు ముస్లింలు బహుజనలు ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడమే ఆనవాయితీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ లోన్లు ఇస్తుంటే అధికారులకు ప్రజాప్రతినిధులు వాళ్ళ ఆస్తుల్లో ఏదో ఇస్తున్నట్టు ఫీల్ అయిపోతున్నారని మండిపడ్డారు ఈ తుప్పు పట్టిన పోక్ లేన్లు ట్రాక్టర్లు ఆటోలను వాహనాలు ఏదో విధంగా రీ మోడలింగ్ చేయించి 2018. 19 సంవత్సరంలో ఎంపిక చేసిన లబ్ధిదారులైన నిరుపేదలైనటువంటి దళితులకు కేతయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుబత్తులమధుసూదన్.దుంపల సుబ్బారావు.ఆరికొండ సురేష్.ముసలి జయరాజ్ తూపిలి వంశీకృష్ణ.వల్లపు ధనుంజయ.వజ సుధాకర్.కంచి అశోక్.ప్రశాంత్. కల్లు అనిల్. శ్రీధర్.ఎస్.కె బాబు. అర్షద్. నంబూరు గణేష్. తదితరులు పాల్గొన్నారు.

అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించి, కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యం. ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు. జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు.. అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తాం.ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం.వెంగళ రావు నగర్ లోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించిన నెల్లూరు పోలీసులు.

త్వరలో రెండుబ్రాంచీలు ఏర్పాటు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

టాక్స్ ను గతంలో ఉన్న అద్దానికంటే నేడు అధికంగా పెంచడానికి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా తీసుకువచ్చేందుకు దేశవ్యాప్తంగా అర్బన్ బ్యాంకులుపోరాటం చేస్తున్నాయని వివరిం చారు అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులో క్రమము తప్పకుండా వాయిదాలు చెల్లించిన వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారిలో కొంతమందిని ఎంపిక చేసి సత్కరించడం జరుగుతుంది అలాగే రిటైర్డ్ ఉద్యోగులను బ్యాంకులో సీనియర్ సభ్యులుగా ఉన్న వారిని కూడా ఈ సభ లో సత్కరించడం అలాగే బ్యాంకు సభ్యుల పిల్లలు పదవ తరగతి లో అత్యధికంగా మార్కులు సాధించిన వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ కింద 5000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అన్ని విధాలుగా బ్యాంకు ఎంతో అభివృద్ధి సాధిస్తున్న ఈ తరుణంలో బ్యాంకులోని ఖాతాదారులు బ్యాంకు అభివృద్ధి కోసం తమ షేర్లను మరింత పెంచుకో పెంచాలని చైర్మన్ కోరారు.ఈఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ.79,52,456-41 నికర లాభం వచ్చిందన్నారు. సభ్యులు అడిగిన పలు సమస్యల పైన ప్రశ్నలపైన చైర్మన్ ఇచ్చిన సమాధా నాలకు సభ్యులు సంతృప్తి చెందారు. తొలుత ఈ సంవత్సరమును సహకార సంవత్సరం గా ప్రభుత్వం ప్రకటించింది అందుకు గాను సహకార పతాకాన్ని చైర్మన్ఎగురవేశారు. అనంతరంగత మహాజన సభ నాటి నుండి నేటివరకు మృతిచెందినబ్యాంకుసభ్యులుఖాతాదారులకు సభ సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషములు మౌనం పాటించింది. బ్యాంకు ఇన్చార్జ్ సీఈఓ ఎం అనిత ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక పై పలువురు తమ సందేహాలను వెలిబుచ్చగా వాటికి చైర్మన్ఇచ్చిన సమాధానాలతో సభ్యులు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గ ఉపాధ్యక్షులు నల్లగండ్ల శ్రీనాథ్, పాలకమండలి సభ్యులు కె వినోదమ్మ, మజ్జిగ ప్రభాకర్ రెడ్డి, షేక్ అమర్ ఖాసిం, అక్రమణం నాగలక్ష్మి, సప్రం మహేశ్వరి, కనుపర్తి శ్రీనివాసమూర్తి, కంచి వెంకటేశ్వరరావు, మన్యం జీవన్ శేఖర్ రెడ్డి, ఇంచార్జి సీఈఓ ఎంఅనిత, సీనియర్ సభ్యులు వి రామరాజు,కే. బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అవసరమైంది, విలువైంది ఆరోగ్యం మాత్రమే :డాక్టర్ ఏంబేటి శ్రీకాంత్

విశాలాంధ్ర-నెల్లూరు: ఈ ప్రపంచంలో మానవునికి అవసరమైనది, విలువైంది ఆరోగ్యం మాత్రమేనని నెల్లూరు జిజిహెచ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ ఎంబెట్టి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం, స్థానిక డైకస్ రోడ్ సెంటర్ లోని వియాని హోమ్‌లో యాన్యువల్ హెల్త్ క్యాంప్ జరిగింది. మెగా మెడికల్ క్యాంపులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు చేసిన పేదలకు, అనాధలకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదన్నారు. విద్య, వైద్యం అందరికీ అవసరం అన్నారు. అందులో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. వియాని హోమ్ సిస్టర్స్ రమా, రూబియా మాట్లాడుతూ ఈ క్యాంప్ నందు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులకు నెల్లూరులోని ప్రముఖ వైద్యశాలలు రిచ్ రవి చిన్నపిల్లల హాస్పిటల్, శ్రీ సాయి చేతన్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్, రామ్స్ డెంటల్ వరల్డ్ అండ్ కిడ్స్ డెంటల్ వరల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో తమ వైద్య సేవలు అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్య, వైద్యం వ్యాపారం కావడంతో పేదలు, నిర్భాగ్యులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, పేదలకు ఉపయోగపడే స్వచ్ఛంద సంస్థల ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్వచ్ఛందసంస్థలు వైద్యం అందుబాటులో లేని చోట మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలన్నరు. శిబిరంలో అన్ని రకముల సాధారణ వ్యాధులు, గైనకాలజీ, డెంటల్, చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. స్టూడెంట్స్‌కి బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల్యాద్రి, డాక్టర్ ఏ.ఝాన్సీ రెడ్డి, డాక్టర్ సోనియా, డాక్టర్ నౌషీన్, పి.హెచ్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జయ పాల్గొన్నారు.

ఎన్‌సిసి 9వ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు: జూన్ 20 నుంచి 29 జూన్ వరకు నిర్వహింపబడిన 9వ వార్షిక శిక్షణ శిక్షణా శిబిరం 9వ రోజు రాత్రి క్యాంపు ఫైర్ నిర్వహించడంతో అత్యంత వైభవంగా శిబిరం ముగిసింది.ఈ నేపథ్యంలో ఏటీసీ-9 గుర్తుగా 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ అండ్ కమాండింగ్ ఆఫీసర్, క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే ఫైరింగ్ రేంజ్లో మొక్కలు నాటారు.ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించే మొక్కలు నాటే కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యా నగర్‌లో నిర్వహించిన వార్షిక ఎన్ సీసీ తొమ్మిదవ వార్షిక శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వి. విజయ కుమార్ రెడ్డి శిబిరం విజయవంతంగా నిర్వహించబడడం పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ శిక్షణా కార్యకలాపాలకు ప్రశాంతమైన నేపథ్యాన్ని అందించిన ఉత్సాహభరితమైన క్యాంపస్ వాతావరణం, క్రమశిక్షణాయుత ప్రాంగణం పచ్చదనం అలరించాయి.10 రోజుల శిబిరంలో, క్యాడెట్లు ఫైరింగ్ పచ్చని చెట్ల పందిరి కింద విద్యా తరగతులు, ఆహ్లాదకరమైన పరిస్థితులలో శారీరక వ్యాయామాలు మరియు పరిశుభ్రమైన ఆహారం వసతితో బాగా నిర్వహించబడిన హాస్టళ్లలో బస చేయడం వంటి విస్తృత శ్రేణి కార్యకలాపాలలో పాల్గొన్నారు. రోజువారీ సాంస్కృతిక కార్యక్రమాలు క్యాడెట్ల మానసిక శ్రేయస్సుకు తోడ్పడ్డాయి. ప్రేరణాత్మక సినిమాలు, అవగాహన సెషన్లు మరియు %ూణ/ూౕ% క్యాడెట్ల కోసం డ్రోన్ టెక్నాలజీ తరగతులు, అగ్నిమాపక, అంబులెన్స్ ఆపరేషన్లు, ట్రాఫిక్ నియంత్రణ శిక్షణ వంటి సాంకేతిక కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ, ఆరోగ్యం, పరిశుభ్రత అవగాహన ఉపన్యాసాలు ,క్యాడెట్ల క్యాంపస్ సందర్శనలు వంటి ప్రత్యేక సెషన్లు %చీజజ% శిక్షణకు సమగ్ర విధానాన్ని ప్రదర్శించాయి. ఈ కార్యక్రమాలన్నింటినీ ప్లాన్ చేయడం మరియు అమలు చేయడం ద్వారా సంస్థాగత ఇమేజ్ మరియు క్రమశిక్షణను పెంపొందించారు.క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొడంగవే తన ప్రసంగంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌సీసీ కార్యకలాపాలను నిర్వహిం చడం ద్వారా - 600 మందికి పైగా క్యాడెట్లకు విజయవంతంగా వసతి కల్పించడం,శిక్షణ ఇవ్వడం ద్వారా - తన సేవలో తాను చూసిన అత్యుత్తమ సంస్థలలో ఒకటిగా ప్రశంసించారు. ఈ శిబిరాలను ఏటా నిర్వహించడంలో నిరంతర మద్దతు ఇచ్చినందుకు కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అవిశ్రాంత అంకిత భావంతో పనిచేసినందుకు కళాశాల సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డిని అభినందించారు. క్యాంప్ నిర్వహణకు అన్ని విధాల చేయూతనిచ్చినందుకు కృతజ్ఞతగా, కమాండింగ్ ఆఫీసర్ డైరెక్టర్ విజయ కుమార్ రెడ్డిని సత్కరిం చారు.ఉత్సాహభరితమైన ప్రదర్శనలు ఉల్లాసమైన స్నేహభావంతో నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలతో క్యాడెట్లు ఆనందించారు. పోటీలలో విజేతలకు ట్రోఫీలను అందజేశారు.గోవిందు నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమంలో కీలక పాత్రలు పోషించిన క్యాంప్ అడ్జుటెంట్ సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ శ్రీ వైకుంఠం అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఈ క్యాంపు విజయవంతం కావడంలో ప్రత్యక్షంగా పరోక్షంగా తన సంపూర్ణ సహకారాన్ని అందించిన సీనియర్ సెకండ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. సెకండ్ ఆఫీసర్‌సి.వి.నాగరాజు, థర్డ్ ఆఫీసర్లు శ్రీ.లక్ష్మీనారాయణ, డి. పెంచలయ్య, గోవిందు, పిఐ సిబ్బంది, పౌర సిబ్బంది తమ శక్తి వంచన అలేకుండా కృషి చేసారు అనంతరం క్యాంపులో పాల్గొన్న క్యాడెట్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

గిరిజనుల స్మశాన సమస్యను పరిష్కరిస్తాం :బొబ్బేపల్లి

విశాలాంధ్ర-ముత్తుకూరు : లింగం గుంట గిరిజన కాలనీవాసుల స్మశాన సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమ న్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం వెంకటాచలం మండలం లింగంగుంట గిరిజన కాలనీవాసుల స్మశాన వాటికను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ఐదేళ్లు వైసిపి పాలనలో ఎన్నోసార్లు సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లింగంగుంట గిరిజనులకి స్మశాన సమస్యను పరిష్కరించండి అని మండల కార్యాల యాలలో వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఏనాడు కూడా వాళ్ళ సమస్యనీ పరిష్కరించే దానికి ప్రయత్నం జరగలేదని తెలిపారు. నేడు మూడు రోజుల ముందు గిరిజన కాలనీకి సంబంధించిన ఒక పెద్దావిడ చనిపోవడంతో వాళ్లు కంప చెట్లను తొలగించుకుంటా శవాన్ని తీసుకువెళ్లి పూడ్చి పెట్టడం జరిగిందన్నారు. అదేపరిస్థితిని తెలియజేయడంతో పాటు నేడు స్వచ్ఛందంగా వాళ్లే కంపను తొలగించుకుంటున్నారని తెలిపారు. ఈ విషయం తెలియడంతో వాళ్ల దగ్గరికి వెళ్లి పూర్తి_స్థాయిలో కూటమిలో భాగంగా మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్మశానాన్నికి హద్దులు వేయించి క్లీన్ చేసి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై మండల డెవలప్మెంట్ ఆఫీసర్తో కూడా ఫోన్లో మాట్లాడించడంజరిగిందన్నారు. త్వరితగతిన వాళ్ళ స్మశానానికి దారి కక్ర తుమ్మ చెట్లను తొలగించి హద్దులు ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని, కూటమి ప్రభుత్వం పేదల కోసం పేదల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి సమస్యలను పరిష్కరిస్తుందన్న రు. ఈ కార్యక్ర మంలో పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, పొట్లూరు సుబ్రహ్మణ్యం, స్థానిక వాసులు పాల్గొన్నారు.

షర్మిల రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం

- సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పై సోషల్ మీడియా ద్వారా పంచ్ ప్రభాకర్ చేసిన అమానుష వ్యాఖ్యలను సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ తెలిపారు. గత శుక్రవారం ఒక యూట్యూబ్ ఛానల్ లో వైసిపి మీడియా విభాగానికి చెందిన వ్యక్తిగా ప్రచారం చేసుకునే చీనేపల్లి,ప్రభాకర్ రెడ్డి అలియాస్ పంచ్ ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు మనోభావాలు దెబ్బతినేలా,అసభ్యకరంగా సభ్య సమాజం తలదించుకునేలా బాధ్యతారహితంగా,బూతు మాటలు మాట్లాడటం సమంజసం కాదని, అలాంటి వ్యక్తిపై కఠినమైన శిక్షలు విధించాలని కోరారు. ఎన్నారైగా ఉంటూ అమెరి కాలో తల దాచుకొని ఇక్కడి పార్టీ నాయకులను, గతంలో న్యాయమూర్తులను కించపరిచే విధంగా మాట్లాడటం, అతనిపై సిబిఐ ఎంక్వయిరీ చేస్తున్నా, ఇంకా కాలయాపన చేయకుండా అతన్ని ఇండియాకి తీసుకువచ్చి కఠినంగా శిక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్ కోరారు. సిటీ కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులు ద్వారా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు నమోదు చేశారు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాఉద్దీన్, ధనుంజయ్, నెహెమ్యా, సేవాదళ్ సుజాత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూర్జహాన్, అష్రాఫ్, ఇర్ఫాన్,నజీర్ అహ్మద్ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

మిగులు భూములను పేదలకు పంచాలి

నెల్లూరు జిల్లా ఏఐకెఎంఎస్ అధ్యక్షులు డిపి పోలయ్య

విశాలాంధ్ర - రాపూరు : ఈ నెల 30న ఏఐకెఎంఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఏఐకెఎంఎస్ అధ్యక్షులు డిపి పోలయ్య తెలిపారు. మైనింగ్ కబంధ హస్తాల్లో నీ బంజరు మిగులు భూములను పేదలకు పంచాలని డిమాండ్తో అడవిలాగా వున్న బంజరు భూమిలో దిగి చెట్టు పుట్ట తొలగించుకొని నిరుపేదలు సాగు చేసుకోవాలని దిగితే సంబంధం లేని వెంకట క్రిష్ణ మైనింగ్తో పోలీస్ ద్వారా 50 మంది దళితులు పైఅక్రమ కేసు బనాయించడం దారుణమన్నారు. ఆదివారం సైదా పురంలోని ఏఐకెఎంఎస్ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యాలయంలో డిపి పోలయ్య మీడియాతో మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి నెల్లూ రు జిల్లా కార్యవర్గం ఆద్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఉమ్మడి జిల్లా భూ సదస్సును గూడూరు రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించ బోతున్నామన్నారు. సైదాపురం మండలంలోని ఊటుకూరు గ్రామ సర్వేనంబర్356,359లో 400 ఎకరాలలో ప్రభుత్వ భూములు ఉన్నాయ న్నారు. సర్వే నంబర్ 356లో 215.65 ఎకరాలు మేత పోరంబోకు భూములను ఆగ్రామంలోని భూస్వాములు పెత్తందారులు అక్రమంగా ఒక్కొక్క రు 5 నుండి 10 ఎకరాలలో వ్యవసాయం చేస్తున్నారన్నారు. భూ స్వాముల ఆక్రమణలోని భూముల పట్ల రెవిన్యూ యంత్రాంగం కళ్ళున్న కబోధిలా వ్యవ హరిస్తుందన్నారు. 359 పి2లోని 50 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలు ఆక్రమించుకుని చెట్టు పుట్ట తొలగిస్తే మాత్రం రెవిన్యూ అధికారులకు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. గ్రామ పెత్తందారులుఆక్రమించుకున్న భూముల్లో ఎటువంటి నిషేధ బోర్డులు పెట్ట కుండా కేవలం దళితులు పేదలు సాగు చేసుకుంటున్న ఆ భూముల్లో సైదాపురం మండలం తహశీ ల్దారు నిషేధ బోర్డులు పెట్ట డమంటే భూస్వాములు తో రెవిన్యూ యంత్రాంగం ఏవిధంగా కుమ్మక్కైందొ అర్థమైందన్నారు. మార్చి 29న సైదాపురం పోలీస్ స్టేషన్లో 14 మంది పై మరి కొందరి పై అక్రమ కేసులను పెట్టారన్నారు. కొంతమంది మైనింగ్ యాజ మాన్యాలతో రెవిన్యూ యంత్రాంగం పోలీస్లు కుమ్మకై దళితులు పేదలపై అక్రమ కేసులను పెట్టీ భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా పేదలకు ప్రభుత్వ భూముల ను దక్క కుండా చేస్తున్నా రన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న 50 ఎకరాల భూములకు హక్కులు కల్పించాలని సైదాపురం మండలం తహశీల్దారు నెల్లూరు ఆర్ డి ఓ జిల్లా కలెక్టర్ కు మొర పెట్టుకున్నా అరణ్య రోదన గా మిగిలి పోయింద న్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు వందల వేల ఎకరాలు అప్పనంగాకట్టబెడుతున్నాయన్నారు. పారి శ్రామిక వాడలు సెజ్లు హైవేలు పేరుతో వ్యవసాయ భూ ములను సముద్ర తీర ప్రాంతాలను కార్పొరేట్ల పరం చేస్తున్నారన్నారు. అసై న్మెంట్ చట్టం అనేక సవరణలకు గురైందన్నారు. అసైన్మెంట్ చట్టం అమలులో ఉన్నప్పుడే సుమారు 25 లక్షలకు పైగా అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయినట్లు కోనేరు రంగారావు కమి షన్తేల్చిందన్నారు. అన్యాక్రాంతం అయిన అసైన్మెంట్ భూముల ను లబ్దిదారులకు దళితులకు పేదలకుప్రభుత్వంస్వాధీనంచేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం బడా కార్పోరేట్ కంపెనీలకు అదానీ అంబానీలకు దాసోహం అయింద న్నారు. నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగా న్నీ సైతం కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికిపూనుకుం దన్నారు. నూతన వ్యవసాయ విధానం ఆ కోవలో నీదేనన్నారు. ఈ నెల 30 న గూడూరు లోని రిటైర్డ్ అధికారుల భవనం లో ఉమ్మడి నెల్లూరు జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జిల్లా సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు కూలీలు మహిళలు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమేష్, పి ఓ డబ్ల్యూ మహిళా నాయకురాలు బి మమత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం వీరంపల్లి క్రాస్ రోడ్ వద్ద హైవేపై ఆదివారం తెల్లవారు జామున పొట్టు ట్రాక్టర్ ను వెనుక చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. దీనితో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడు. నెల్లూరు వైపు వరి పొట్టుతో వెళ్తున్న ట్రాక్టర్ను వెనకనుంచి అదే మార్గంలో నెల్లూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. దీనితో ట్రాక్టర్ డ్రైవర్ నెల్లూ రుకు చెందిన శ్రీనివాసులు(53) రోడ్డు మీద పడిపోయాడు. లారీ కిందపడి నుజ్జు నుజ్జయి చనిపోయాడు. మృతుడు వివరాలు నెల్లూరు నుండి నాయుడుపేటకు వెళ్లి పొట్టలోడను అన్లోడ్ చేసుకుని తిరిగి నెల్లూరు వెళుతుండగా వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద వెనకవైపు వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ శివ రాకేష్ కేసు నమోదు చేశారు..

మండల టిడిపి అధ్యక్షున్ని కలిసిన జనసేన నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు పెనుబాక ప్రసాద్ ఆధ్వర్యంలో, మండల జనసేన నాయకులు నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్యను ఆదివారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల జనసేన పార్టీ నాయకులు నీటి సంఘం టి సి నెంబర్ పెనుబాక మహేష్, ఖాదర్ వల్లి, పెనుబాక పవన్, జాకీర్ పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో గ్రోమోర్ సెంటర్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కోరమండల్ కంపెనీ మన గ్రోమోర్ సెంటర్ వారు మండలకేంద్రమైన వలేటివారిపాలెంలో ఆదివారం నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏరియా మేనేజర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కోరమండల్ కంపెనీల ద్వారా ఎరువులు పురుగుమందులు అలాగే విత్తనాలు స్ప్రేయర్లు పశు వుల దాన, ఇన్సూరెన్సును వాహనాలకు, రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా డ్రోన్ స్ప్రేయింగ్ లను తక్కువ ధరలో అందిస్తున్నామని ఆధునిక పరిజ్ఞానంతో మై గ్రోమోర్ యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చామని అన్ని రకాల డిజిటల్ పేమెంట్ లను గ్రోమోర్ సెంటర్లో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఏర్పా టు చేసిన సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మార్కె టింగ్ మేనేజర్ గోపి ఏరియా ఆడిటర్ వసంత, మద్దు లూరు ప్రసాద్ స్థానిక మేనేజర్ రమణయ్య, రైతులుకట్టా హనుమంతురావు, గుత్తా గోపి, చప్పిడి రాదా కృష్ణ, పొట్టేళ్ల అంజయ్య రైతులు పాల్గొన్నారు.

మృతుని అంత్య క్రియలకు అర్థిక సాయం :ఈగా రాజారెడ్డి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని గోనుపల్లి పంచాయితీ లోని రాంకూరు గ్రామంలోని ముస్లీం మైనారటీకి చెందిన ఇమాం సాహెబ్ భార్య మీరాభి మృతి చెందాడు. గోనుపల్లి గ్రామ టిడిపి నాయకులు ఈలోగా రాజారెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులను పరామార్శించారు. అంత్యక్రియలకు రూ.5000 ఆర్థిక సహా యం అందజేసారు. వీరితో పాటు రాంకూరు తెలుగు దేశం గ్రామ టిడిపి నాయకులు నాగా గోవర్ధన రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర -కందుకూరు : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆదివారం టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులతో కలిసి కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారంపై చర్చ, జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహణ, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నేతలతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి :మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర టిడిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులతో కలిసి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారంపై చర్చ..– జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహణ, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నేతలతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు.

జనసేన కుటుంబానికి తన వంతు సాయం

విశాలాంధ్ర-జలదంకి : జనసేన జలదంకి గ్రామం కి చెందిన క్రియాశీల సభ్యుడు రియాజ్ సోదరి కరిష్మా గత 4 నెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ మంచంలో ఉంది. దిన వారి కూలి పని చేసుకొని కనీస వైద్యం కు ఆర్ధిక ఇబ్బందులతో వున్నారని తెలిసి జనసేన ఉదయగిరి నియోజకవర్గం %జూశీఎ% కొట్టె వెంకటేశ్వర్లు స్పందించి ఆదివారం కరిష్మా ఇంటికి వెళ్ళిపది వేలు ఆర్ధిక సాయం చేసారు. కరిష్మా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు రామ చైతన్య, తోట మురళి, రఘు,అరవింద్, జానీ, మహీదర్, మహీంద్రా,రియాజ్, రమేష్, రేవంత్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందజేయాలి

విశాలాంధ్ర-కావలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వము దార్శనికుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమము అభివృద్ధి సమపాళ్లలో తీసుకు పోవుతోంది. కానీ కింది స్థాయిలో ఎన్నో అవరోధాలు వారికి వారే కల్పిస్తూ ఇది మంచి ప్రభుత్వము అనేదానికి అవరోధం కల్పిస్తున్నారు. ఉదాహరణకు కావలి ఉదయగిరి నియోజకవర్గాలలో కొన్నిచోట్ల విచారించగా అధిక చోట్ల దివ్యాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందటం లేదు అని తెలిసినది ప్రభుత్వం దివ్యాంగులకు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందజేయాలని రేషన్ డీలర్లకు ఆర్డర్ పాస్ చేసింది కానీ ఈ ఆర్డరు సరిగా అమలు కావడం లేదు. ఇంకా ఏ విధంగాప్రభుత్వ మంచి పథకాలు ప్రజలకు చేరువవుతాయి ఇది మంచి ప్రభుత్వం అని ఏ విధంగా చెప్పుకుంటారు దీనికి ముఖ్యమైన కారణం కిందిస్థాయి అధికారులు అనగా ఆర్డీవో ఎమ్మార్వో వీఆర్వో పంచాయతీ సెక్రెటరీ సచివాలయం వెల్ఫేరులు పింఛన్లు ఇచ్చే వాలంటీరు ల ద్వారా ఇది జరగాలి. వీరిపై ఎప్పుడు సమీక్షలు జరగాలి ఇది జరగకపోవడం వల్ల ప్రభుత్వానికి మంచి ప్రభుత్వం అని పేరు రావడం లేదు ఉదాహరణకు కావలి మండలంలో చన్నాయ పాలెం అనే గ్రామంలో సుమారు 15 మంది దివ్యాంగులు ఉన్నారు అందులో సుబ్రహ్మణ్యం పూర్తిగా అందులు, జయమ్మ కాళ్లు లేని దివ్యాంగులు టీచర్స్ కాలనీలో ఉంటారు ముసునూరు 15వ వార్డు వీరి రేషన్ షాపు ముసునూరు పంచాయతీ 15 రోజులు ముందుగా ప్రభుత్వము రేషన్ డీలర్ వద్దకు రేషన్ను పంపించిన కూడా ప్రభుత్వ అధికారులు ఎమ్మెల్యేలు తమ స్థాయిలలో రివ్యూ, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసుకోవా ల్సిందిగా కోరుచున్నాను మంచి ప్రభుత్వానికి మంచి ప్రభుత్వము అని ప్రజల్లోకి విరివిగా తీసుకుని వెళ్లాలని తప్పులు సరిచేసుకోవాలని ప్రార్థిస్తున్నాను ఇట్లు తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కావలి వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ మండవ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, అప్, కాంగ్రెస్ 26 మంది రైతులు అరెస్ట్

విశాలాంధ్ర-కందుకూరు : కరేడులో బలవంతపు భూసేకరణ ఆపాలని, కోరుతూ, బలవంతపు భూసేకరణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో, జాతీయ రహదారిపై దిగ్బంధనాన్ని విజయవంతం చేయడం జరిగింది. పోలీసులు ఈ దిగ్బంధనాన్ని విచ్చిన్నం చేయడం కోసం వందలాదిమంది పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. సిపిఎం నాయకులు, తాళ్లూరి మాల్యాద్రి, జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, అప్ నేత నేటి మహేశ్వరరావు, పోరాట కమిటీ నాయకులు మిరియం శ్రీనివాసులు, కాంగ్రెస్ రాష్ట్ర ఏఐసిసి సభ్యురాలు సుంకర పద్మశ్రీ, సామాజికవేత్త డాక్టర్ కే వసుంధర, పెద్దపల్లి పాలెం రైతులు మొత్తం 26 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులకు నిరసనగా, రెండు వేలమంది, పోలీస్ యొక్క నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా జాతీయ రహదారిని దిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమంలో 139 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కూడా ఆందోళనలో రాస్తారోకోలో పాల్గొన్నారు. పోలీసులు అత్యుత్సాహంతో, మహిళలు అని కూడా చూడకుండా, మహిళా కారుని అడ్డగించి, అద్దాలు పగలగొడతామని బెదిరించి, భయాందోళన సృష్టించి, అరెస్టు చేయడం జరిగింది. మా భూములు మేము ఇవ్వము. ఇస్తే మేము అడుక్కోవాల్సి వస్తుంది, మరోచోటకి ఇండో సోల్ కంపెనీని తరలించండి. మహిళలు వందలాదిమంది జాతీయ రహదారిపై పట్టు వదలని విక్రమార్కుడిలా భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు అరెస్టులు చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి.

అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

కందుకూరు పోలీస్ స్టేషన్లో అక్రమంగా అరెస్ట్ చేసిన 26 మంది భూ పోరాట నాయకులను, సిపిఎం నెల్లూరు జిల్లా కమిటీ కమిటీ కార్యదర్శి మూలం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలి పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్సీ గౌస్,పి. పెంచలయ్య అరెస్ట్ అయిన వారిని పరామర్శించి వారికి సంఘీభావం తెలిపారు ఈ పోరాటానికి పూర్తి మద్దతు తెలియజేశారు. సందర్భంగా కందుకూరు సుందరయ్య భవన్లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి, అక్రమ అరెస్టులను ఖండించి, బలవంతపు భూసేకరణ ఆపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రామాయపట్నం పోర్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకుండా, చేసి, చేవూరు రైతులను నట్టేట ముంచిన ఇండోసిల్ కంపెనీ, కరేడు రైతులను నట్టేట ముంచడానికి బయలుదేరిందని, తీవ్రంగా విమర్శించారు. చేవూరులో రోడ్డు కోసం దళితుల భూములు తీసుకొని ఇప్పటికీ నష్టపరహారం చెల్లించలేదని, కరేడులో కూడా చేవూరు రైతులను ముంచినట్టే ముంచుతారని , ఇండోసోల్ కంపెనీ పై తీవ్రంగా వెచ్చరు పడింది. వెంటనే భూసేకరణప్రకటనను వెనక్కు తీసుకోవాలని, లేకుంటే రైతులు దళిత గిరిజనులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ హెచ్చరిక చేశారు. మహిళలు అని కూడా చూడకుండా, ఉలవపాడు ఎస్సై అంకమ్మరావు దురుసుగా ప్రవర్తించడాన్ని సిపిఎం తప్పు పట్టింది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల యొక్క ఆందోళనను అర్థం చేసుకొని బలవంతంగా భూసేకరణ చేయటాన్ని ఆపాలని సిపిఎం డిమాండ్ చేసింది.

హిందీ సర్టిఫికెట్స్ అందజేత

విశాలాంధ్ర-కావలి : ఇటీవల సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు హిందీ ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర,ప్రవేశిక పరీక్షలు రాయడం జరిగింది. పాసైన విద్యార్థులు నేడు కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎ విఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా, ఉపాధ్యాయురాలు జి.కళ్యాణి పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు హిందీ పరీక్షలు రాసేందుకు పరీక్ష ఫిజు కట్టిన జి కళ్యాణికి , బుక్స్ వితరణ చేసిన దాత ఎం వి ఎన్ ప్రసాద రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయురాలు జి. కళ్యాణి ను సంస్థ ద్వారా ఘనంగా సత్కరించారు. తర్వాత బ్యాచ్‌కి కూడా తమ సహాయ సహకారాలు అందజేస్తామని ఎం వి ఎన్ ప్రసాద రావు,జి కళ్యాణి లు తెలిపారు. విద్యార్థులకు టీచర్లను పెట్టి శిక్షణ ఇప్పిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను, టీచర్ల జీతాలకు సహాయం అందజేస్తున్న సంస్థ సభ్యులను అభినందించారు.

లోక కళ్యాణం కోసం గాయత్రీ యజ్ఞం :జనసేనకిషోర్ గునుకుల

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : గాయత్రీ పరివార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో నెల్లూరు సర్వోదయ కాలేజీ లో 108 కుండలముల తో జరిగిన గాయత్రీ మహా యజ్ఞంలో భక్తులతో పాటు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సతీమణి విజయ లక్ష్మి పాల్గొన్నారు లోక కళ్యాణం,విశ్వ కళ్యాణం,కాలుష్య నివారణ కొరకు దేశాన్నిశక్తివంతం,సమర్ధవంతం,సుసంపన్నం చేసేందుకు వేలాది మంది భక్తులతో యజ్ఞానికి సంబంధించిన పూజ సామాన్లు అన్నీ కూడా ఉచితంగా సమకూరుస్తూ సనాతన ధర్మాన్ని ముందుకు నడిపిస్తున్న కార్యనిర్వాహకులు అభినందనలు తెలిపారు.